# సాంఘిక శాస్త్రం

## పాఠ్య ప్రణాళిక

I. పాఠం పేరు: ప్రభుత్వ బడ్జెట్ – పన్నులు

II. తరగతి: **9వ**

III. పీరియడ్ల సంఖ్య: **10**

IV. పాఠం ద్వారా ఆశించే సామర్థ్యాలు:

**1) విషయావగాహన**

- ప్రభుత్వానికి బడ్జెట్ అవసరం గురించి వివరిస్తారు.

# 1) విషయావగాహన

- ప్రభుత్వానికి బడ్జెట్ అవసరం గురించి వివరిస్తారు.
- ఆదాయపుపన్ను, ఎక్సైజ్ సుంకానికి మధ్యగల వ్యత్యాసాలు చెబుతారు.
- పన్నుల విధింపు వల్ల పేదవారికి కలిగే ఇబ్బందులకు కారణాలు చెబుతారు.
- ఎక్సైజ్ సుంకానికి, కస్టమ్స్ సుంకానికి మధ్యగల వ్యత్యాసాలు చెబుతారు.
- ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు గల తేడాలను చెబుతారు.

## 2) పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం

- పేజి నెం. 139లోని రెండవ పేరా చదివి, దానిపై వ్యాఖ్యానిస్తారు.
- ‘ప్రత్యక్ష పన్నులు’ అనే పేరాను చదివి, తన అభిప్రాయాలు చెబుతారు.

## సి) సమాచార నైపుణ్యాలు

- కుటుంబాల ఆదాయ, వ్యయ సమాచారాన్ని సేకరించి, పట్టికలో నమోదు చేసి, విశ్లేషిస్తారు.
- పేజి నెం. 132లోని పై (pie) చార్టును గ్రాఫ్ రూపంలోకి మారుస్తారు.
- వివిధ రకాల వస్తువులను సేకరించి, ధరల పట్టికను తయారు చేస్తారు.

## డి) సమకాలీన అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించడం

- తరచుగా పెరుగుతున్న బస్సు చార్జీల వల్ల కలిగే పరిణామాలపై ప్రతిస్పందిస్తాడు.
- రకరకాల పన్నులపై ప్రశ్నిస్తారు.
- పన్నుల పెంపు వల్ల నేటి మానవుని జీవన విధానంలో కలిగే మార్పులపై ప్రతిస్పందిస్తాడు.

## ఇ) పట నైపుణ్యాలు

- భారతదేశ పటంలో ప్రభుత్వరంగ సంస్థలుండే కొన్ని నగరాలను గుర్తిస్తారు.

## ఎఫ్) ప్రశంస, సున్నితత్వం

- పన్నుల ఎగవేత గురించి కొన్ని నినాదాలు రాస్తారు.
- పన్నులు సక్రమంగా చెల్లించే వారిని ప్రశంసిస్తారు.
- ప్రభుత్వం కల్పించే ప్రజా సంక్షేమ పథకాలకు పన్నుల రాబడి మూలాధారం అని గుర్తిస్తారు.

# V. పీరియడ్ వారీగా భావనలు, బోధనాభ్యసన అంశాలు మరియు విధానాలు

| పీరియడ్ | భావనలు | బోధనా వ్యూహాలు, పద్ధతులు | టి.ఎల్.ఎం./ వనరులు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 | ప్రభుత్వ బడ్జెట్ – పన్నులు, ప్రభుత్వ పాత్ర | • కాన్సెప్ట్ మ్యాపింగ్<br>•పదజాలంపై చర్చ<br>•చదవడం, ప్రతిస్పందించడం<br>• ప్రశ్నలు–చర్చ | • ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించే చిత్రాలు<br>•బడ్జెట్‌కు సంబంధించిన పేపర్ కటింగ్స్ | • ప్రభుత్వానికి బడ్జెట్ ఎందుకు అవసరం?<br>• ప్రభుత్వాలు ప్రజలకు రాయితీలు ఎందుకు ఇస్తాయి? |

| పీరియడ్ | భావనలు | బోధనా వ్యూహాలు, పద్ధతులు | టి.ఎల్.ఎం./ వనరులు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 | ప్రభుత్వ ఖర్చులు | • ప్రశ్నలు–చర్చ<br>• పదజాలంపై చర్చ<br>•చదవడం, ప్రతిస్పందించడం<br>• విశ్లేషణ (పై చార్టు) | • బడ్జెట్‌కు సంబంధించిన పేపర్ కటింగ్స్ | • ప్రభుత్వాలు వేటిపై ఖర్చు చేస్తాయి?<br>• ప్రభుత్వ బడ్జెట్ ప్రతి సంవత్సరం ఎందుకు పెరుగుతుంది? |

| పీరియడ్ | భావనలు | బోధనా వ్యూహాలు, పద్ధతులు | టి.ఎల్.ఎం./ వనరులు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 | పన్నులు<br>పరోక్ష పన్నులు<br>ఎక్సైజ్ సుంకం<br>అమ్మకపు పన్ను | • పరిస్థితి విశ్లేషణ, ప్రతిస్పందన<br>• ప్రశ్నించుట<br>• సమాచార సేకరణ, ప్రదర్శన, విశ్లేషణ | • వివిధ వస్తువుల సేకరణ (సబ్బు కవర్లు, టూత్‌పేస్ట్ డబ్బాలు మొ॥వి. | • ఎక్సైజ్ సుంకానికి, కస్టమ్స్ సుంకానికి మధ్యగల వ్యత్యాసాలేవి?<br>• పరోక్షపన్నులకు ఉదాహరణలు ఇవ్వండి. |

| పీరియడ్ | భావనలు | బోధనా వ్యూహాలు, పద్ధతులు | టి.ఎల్.ఎం. / వనరులు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 | విలువ ఆధారిత పన్ను (వ్యాట్) | • కాన్సెప్ట్ మ్యాపింగ్<br>• చదవడం, ప్రతిస్పందించడం<br>• జట్టుపని<br>• ప్రదర్శన–చర్చ<br>• ప్రశ్నించడం | • వ్యాట్‌ను సూచించే బిల్లులు | • వ్యాట్ వల్ల కలిగే ప్రయోజనాలు ఏవి?<br>• వ్యాట్‌పై మీ అభిప్రాయం చెప్పండి. |

| పీరియడ్ | భావనలు | బోధనా వ్యూహాలు, పద్ధతులు | టి.ఎల్.ఎం./ వనరులు | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| 5 | ప్రత్యక్ష పన్నులు ఆదాయపు పన్ను కార్పొరేట్ పన్ను | • చదవడం, ప్రతిస్పందించడం<br>• ప్రశ్నించడం<br>• ప్రశ్నలు–చర్చ<br>• జట్టుపని–చర్చ | • పన్నులకు సంబంధించిన సమాచార పట్టికలు | • వ్యాట్ వల్ల కలిగే ప్రయోజనాలు ఏవి?<br>• వ్యాట్‌పై మీ అభిప్రాయం చెప్పండి. |